‘ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది డుమ్మా’

కార్యాలయంలో సిబ్బంది లేకపోవడంతో అక్కడే ఉన్న రాజ్‌కుమార్

భీమారం, ఫిబ్రవరి 14 : భీమారం ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించడం లేదని బీఆర్ఎస్ పార్టీ భీమారం మండలాధ్యక్షుడు కలగూర రాజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఎన్నికల సమావేశం ఉందని అధికారులు చెప్పగా, తీరా ఇక్కడికి వస్తే అధికారులు, సిబ్బంది అందుబాటులో లేరని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే పట్టింపులేనితనం వల్లే అధికారులు విధులకు డుమ్మా కొడుతున్నారన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్న మహేశ్

చెన్నూర్, ఫిబ్రవరి 14 : బీఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్–రాణి అలేఖ్య పెండ్లి రోజు సందర్భంగా చెన్నూర్ పట్టణంలోని నల్లగొండ పోచమ్మ వాడ పాఠశాలలో విద్యార్థులకు బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి, మాజీ కౌన్సిలర్ రేవెల్లి మహేశ్ శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. వెనుకబడిన చెన్నూర్ నియోజకవర్గాన్ని ఎమ్మెల్యేగా బాల్క సుమన్ వేలకోట్లతో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బడుగు రవి, బీఆర్ఎస్ నాయకులు తిరుపతి సురేశ్, గడిపల్లి సంతోష్, రాగం సాయి, క్రాంతి, రాజు, రవి, రాజేశ్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి

హాజీపూర్, ఫిబ్రవరి 14 : హాజీపూర్ గ్రామ శివారులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గుర్తు తెలియని మహిళ గురువారం రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ గోపతి సురేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12వ తేదీన హాజీపూర్‌కు చెందిన పూస్కూరి శ్రీనివాస్ రావు బైక్‌పై మంచిర్యాల వైపు వెళ్తున్నాడు. సుమారు 50 నుంచి 55 ఏళ్ల గల గుర్తు తెలియని, మతిస్థిమితం లేని మహిళను ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో పూస్కూరి శ్రీనివాస్ రావు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. మహిళకు తీవ్రగాయాలవగా, మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందింది. మహిళా మృతదేహాన్ని మంచిర్యాల గోదావరి తీరంలో ఖననం చేశారు. హాజీపూర్ పంచాయతీ కార్యదర్శి కొంక నాగరాజు ఫిర్యాదు మేరకు పూస్కూరి శ్రీనివాస్ రావుపై కేసు నమోదు చేసినట్లు, వాహనాన్ని సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాటరాయుళ్ల బైండోవర్

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 14 : పేకాటాడుతూ పట్టుబడిన బత్తుల రమేశ్, కోన తిరుపతి, బేర రాజయ్య, సంగ ఓదయ్య, గోర్క మల్లేశ్, వనపర్తుల సుధాకర్, మండె సత్తన్నను శుక్రవారం తహసీల్దార్ దిలీప్‌కుమార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ పీ సతీశ్ తెలిపారు. మండలంలోని బలరావుపేట శివారులో ఈ నెల 12న పేకాట స్థావరంపై సిబ్బందితో కలిసి ఎస్ఐ దాడులు చేశారు. ఏడుగురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. రూ.లక్ష పూచీకత్తుపై బైండోవర్ చేసినట్లు తెలిపారు.

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, ఫిబ్రవరి 14 : స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ కోసం నియమితులైన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జడ్పీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియను అధికారులు సమన్వయంతో పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. వివాదాలకు తావు లేకుండా ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిధులు నిర్వహించాలని సూచించారు. సమావేశంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ

తనిఖీలు నిర్వహించాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక, ఫిబ్రవరి 14 : జిల్లాలోని మీ సేవ కేంద్రాల్లో తనిఖీలు చేపట్టాలని డీఆర్వో లోకేశ్వర్ రావు శుక్రవారం తహసీల్దార్లకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని మీ సేవ కేంద్రాల్లో కేటాయించిన వారు కాకుండా ఇతరులు నిర్వహిస్తున్నారని, ఉద్యోగాలు వచ్చిన వారు సైతం బంధువులకు లీజుకు ఇచ్చి నడిపిస్తున్నారని ఆర్టీఐ ఆక్టివిస్ట్ మహమ్మద్ ఆసిఫ్ ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డీఆర్వో స్పందిస్తూ తనిఖీలు చేపట్టాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకుంటాం

కౌటాల, ఫిబ్రవరి 14 : మండలంలోని గుండాయిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్ఎం గోడం నానాజీ తెలిపారు. ‘నమస్తే తెలంగాణ’లో శుక్రవారం ప్రచురితమైన ‘విద్యార్థులను చితకబాదిన టీచర్’ కథనానికి ఆయన స్పందించారు. విద్యార్థులపై చేయిచేసుకున్న ఘటన చాలా బాధాకరమని, శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులపై దాడి చేసిన ఉపాధ్యాయుడిపై మెమో జారీ చేయడంతో పాటు, చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటానని, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మెరుగైన విద్యనందిస్తామని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల చదువుపై దృష్టిపెట్టాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హాజీపూర్, ఫిబ్రవరి 14 : హాజీపూర్ మండలం రాపల్లిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో వీసీబీ బ్రేకర్ పనులు నిర్వహిస్తున్నందున శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహేందర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. రాపల్లి, నర్సింగాపూర్, ధర్మారం గ్రామాల్లో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

కౌటాల, ఫిబ్రవరి 14 : కొత్తగా నిర్మిస్తున్న 132 కేవీ సబ్‌స్టేషన్‌కు విద్యుత్ లైన్ నిర్మాణం నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కౌటాల సబ్ డివిజన్ ఏడీఈ రాజేశ్వర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కౌటాల సబ్ డివిజన్ పరిధిలోని కౌటాల, లోనవెల్లి, చింతలమానేపల్లి, బెజ్జూర్ మండలాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

కౌటాల, ఫిబ్రవరి 14 : రంగారెడ్డి జిల్లా 9వ అదనపు కోర్టు మహిళా న్యాయమూర్తి హరీషపై రిమాండ్‌లో ఉన్న నిందితుడు కరణ్ సింగ్ దాడికి నిరసనగా శుక్రవారం సిర్పూర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. హత్య కేసు తీర్పు విషయంలో నిందితుడు ఇలా మహిళా న్యాయమూర్తిపై న్యాయ స్థానంలోనే దాడి చేయడం ఎంతో బాధాకరమైన విషయంగా పరిగణిస్తున్నామని పేర్కొన్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి గణపతి, న్యాయవాదులు రైజ్ అహ్మద్, శంకర్ రావు, దయరాజ్ సింగ్, శ్రీనివాస్, సీహెచ్ శ్రీనివాస్, సతీశ్, గంట కళ్యాణ్, దివాకర్, విజయ్, మతిన్, రవీందర్‌లు పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 14 : రంగారెడ్డి కోర్టు న్యాయమూర్తిపై జరిగిన దాడికి నిరసనగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని న్యాయవాదులు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్ మాట్లాడుతూ బార్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ పిలుపు మేరకు విధులను బహిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, న్యాయవాదులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 14 : లక్షెట్టిపేటలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్, న్యాయవాదులు కోమిరెడ్డి సత్తన్న, రాజేశ్వర్ రావు, సత్యనారాయణ, సురేందర్, అక్కల శ్రీధర్, పద్మ, రాజేశ్వర్, ప్రదీప్, సుమన్, రెడ్డిమల్ల ప్రకాశం, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలపై భయం వీడాలి

మందమర్రి రూరల్, ఫిబ్రవరి 14 : విద్యార్థులు పరీక్షలపై భయం, ఒత్తిడిని వీడాలని, పబ్లిక్ పరీక్షల్లో విజయం సాధించాలని మందమర్రి పీహెచ్‌సీ వైద్యాధికారి రమేశ్ సూచించారు. మండలంలోని కేజీబీవీలో పదోతరగతి, ఇంటర్ విద్యార్థులకు శుక్రవారం పరీక్షలు, ఆరోగ్య సూత్రాలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ అనిత, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సునీత, సూపర్‌వైజర్లు కళావతి, విజయ ఏఎన్ఎం సుశీల, శంకరవ్వ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక కుటుంబాలకు మంచినీరు అందించాలి

రెబ్బెన, ఫిబ్రవరి 14 : బెల్లంపల్లి ఏరియా గోలేటి టౌన్‌షిప్ కార్మిక కాలనీల్లో నివాసముంటున్న కార్మికులకు మంచినీరు అందించాలని హెచ్ఎంఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు పత్తెం రాజబాబు కోరారు. గోలేటిలోని జీఎం కార్యాలయంలో శుక్రవారం జీఎం శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. ఆర్గనైజర్స్ ఇనూస్, కల్లూరి రాజు తదితరులున్నారు.

భీమా బాయి జయంతి

వాంకిడి, ఫిబ్రవరి 14 : మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో శుక్రవారం అంబేద్కర్ తల్లి భీమా బాయి రాంజీ సత్పాల్ 171వ జయంతిని బౌద్ధ మహా సభ, అంబేద్కర్ సంఘం, సిద్ధార్థ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాసభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహుల్కర్, అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు జయరాం ఉప్రే, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్, ఉపాధ్యక్షుడు దుర్గ హంసరాజ్, ఎస్ఎస్‌డీ ఇన్‌చార్జి దుర్గం సందీప్, బౌద్ధ సమాజ అధ్యక్షుడు విలాస్, రాజేంద్ర ప్రసాద్, బౌద్ధ ఉపాసకులు పాండుజీ, నాయకులు రోషన్, అరుణ్, విజయ్, శ్యామ్‌రావ్, దిలాజి, వివేక్, బల్వంత్, ఇంద్ర జిత్, ప్రతాప్, రమేశ్, రాజేశ్వర్, దేవాజీ, దుర్గం మనోజ్, జాడే రమేశ్, దుర్గం చింటూ, విద్యాసాగర్ , మహేశ్, మహేందర్, శ్రీధర్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అయుత చండీయాగం

సీసీసీ నస్పూర్, ఫిబ్రవరి 14 : నస్పూర్‌లో శనివారం నుంచి శ్రీ వైష్ణవ అయుత చండీ అతిరుద్ర యాగం నిర్వహిస్తున్నామని, 16 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని శ్రీకృష్ణ పీఠాధిపతి కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామిజీ పిలుపునిచ్చారు. నస్పూర్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. చండీయాగం కార్యక్రమాల వివరాలు వెల్లడించారు. 620 మంది రుత్వికులు యాగశాలల్లో చండీయాగం నిర్వహిస్తారని చెప్పారు. నిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు చండీహోమం జరుగుతుందని, మహాశివరాత్రి రోజు 24 గంటల పాటు అఖండ అభిషేకాలు, యాగాలు ఉంటాయని తెలిపారు. హోమం చేసుకోవాలనుకునే వారు ముందుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఇందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

పులాజీ బాబా ధాన్యకేంద్రం వార్షికోత్సవం

వాంకిడి, ఫిబ్రవరి 14 : మండలంలోని బంబార గ్రామంలో గల పులాజీ బాబా ధ్యాన కేంద్రం 16వ వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మాలీ సంఘం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు సెండ్ వాసు జెండా వద్ద పూజలు చేశారు. అంతకుముందు ఆయనను ధ్యాన మండల కేంద్ర శాఖ కమిటీ సభ్యులు బెండరి కృష్ణాజి, జ్యోతిబా, పెట్ కార్ సతీశ్, సెండే రవి, సండే అన్నాజీ సన్మానించారు. కమిటీ నిర్వాహకులు ఆనందరావు, రమేశ్, కృష్ణాజి, ప్రకాశ్, బడిరాం, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

20న చలో విద్యుత్ సౌధ

మంచిర్యాలలో పోస్టర్లను విడుదల చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్లు

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 14 : సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ఈ నెల 20న చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ నాయకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మంచిర్యాలలోని విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఆవరణలో పోస్టర్లను విడుదల చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలని, ఐటీఐ చేసినవారికి జేఎల్ఎం, జేపీఎంగా.., డిగ్రీ, పీజీ చేసినవారికి జూనియర్ అసిస్టెంట్‌గా.., డిప్లొమా చేసినవారికి సబ్ ఇంజినీర్లుగా.., టెన్త్, ఇంటర్ చేసిన వారికి ఆఫీస్ సబార్డినేట్లుగా పోస్టింగ్‌లు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో టీవీఏసీ జేఏసీ మంచిర్యాల జిల్లా చైర్మన్ పసుల తిరుపతి, జనరల్ సెక్రటరీ దేవేందర్‌రెడ్డి, అనిల్, కృష్ణ, శ్రావణ్, మురళి, శ్రీనివాస్, సునీల్, రాజమల్లు, వెంకటేశ్, సురేందర్, దశరథం తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కన్నెపల్లి, ఫిబ్రవరి 14 : నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని ప్రాజెక్టు డైరెక్టర్ రాథోడ్ రవీందర్‌నాయక్ తెలిపారు. కన్నెపల్లి మండలంలోని ఆయుర్వేదిక్ యోగా సెంటర్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. పలు సూచనలు చేశారు. నిత్యం ఉదయం, సాయంత్రం యోగా క్లాసులు నిర్వహించి, ప్రజలకు యోగ వల్ల కలిగే లాభాలను వివరించాలని ఇన్‌స్ట్రక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ డాక్టర్ సంజయ్‌కుమార్, శిక్షకురాలు రజిత పాల్గొన్నారు.

కాసిపేట-2 ఇంక్లైన్ గనిలో గరిష్ఠ ఉత్పత్తి

కాసిపేట, ఫిబ్రవరి 14 : మందమర్రి ఏరియా కాసిపేట-2 ఇంక్లైన్ గని ఏర్పాటు నుంచి మొదటిసారి గురువారం అత్యధిక బొగ్గు ఉత్పత్తి సాధించింది. ఈ మేరకు శుక్రవారం గని మేనేజర్ కార్యాలయంలో మేనేజర్ గొడిశెల లక్ష్మీనారాయణ ప్రత్యేక సమావేశం నిర్వహించి, ఉద్యోగులు, అధికారులను అభినందించారు. ఒక్క రోజులో 443 టబ్బుల ఫిల్లింగ్ ద్వారా అత్యధికంగా 600 టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు పేర్కొన్నారు. భాగస్వాములైన ఉద్యోగులను అభినందిస్తూ ఇదే ఉత్సాహాన్ని పెంపొందిండాలని ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రెండు నెలలు ఇదే స్ఫూర్తితో ఉత్పత్తి కొనసాగించాలని, మరో 10 శాతం అధిక ఉత్పత్తి కోసం ప్రతి ఉద్యోగి, అధికారి అంకితభావంతో పని చేయాలని కోరారు. అనంతరం ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించేందుకు గని ఆఫీసర్లు, సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అధికారులు, సూపర్‌వైజర్లు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమావేశంలో ఏజెంట్, మేనేజర్, అధికారులు

మహిళ కు పరామర్శ

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 14 : మంచిర్యాల జిల్లా మాతా శిశు దవాఖానలో కడుపులోనే బిడ్డను పోగొట్టుకున్న మహిళను సీపీఐ బృందం శుక్రవారం పరామర్శించింది. వైద్యులు సకాలంలో వైద్యం అందించకపోవడంతో నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన గావిడి సుమలత తన కడుపులోనే శిశువు మృతిచెందిందని పేర్కొన్నారు. అందుకు కాకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, కమిటీ సభ్యులు దుంపల రంజిత్ కుమార్, ఐఆర్‌సీపీ నాయకులు కామిల్లా జయరావ్ పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న సభ్యులు

ఖిల్లా మైసమ్మ జాతర ప్రారంభం

రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 14 : కాతన పల్లి మున్సిపాలిటీ 9వ వార్డు పరిధి (బొక్కల గుట్ట పంచాయతీ శివారు)లోని అటవీ ప్రాంతం గాంధారిఖిల్లా జాతర శుక్రవారం ప్రారంభమైంది. బొక్కల గుట్ట సమీపంలోని సదర్ల (దారి) భీమన్నకు నాయక్‌పోడ్ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా కాలినడకన దేవతా విగ్రహాలను శుద్ధి చేసేందుకు గోదావరికి తీసుకెళ్లారు. సాయంత్రం ఆలయానికి చేరుకున్నారు. రాత్రి ఆటాపాటలతో సంతృప్తి పరిచారు. అంతకుముందు భీమన్న వద్ద మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పూజలు చేశారు. అక్కడి నుంచి 2 కిలోమీటర్ల దూరాన దట్టమైన అటవీ ప్రాంతంలోని గుట్టపైన గల గాంధారీఖిల్లాకు చేరుకొని, గాంధారి కాలభైరవుని వద్ద పూజలు చేశారు. జాతర పనులను అన్నిశాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. జాతరలో వివిధ ప్రభుత్వ విభాగాల సమన్వయంతో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశించారు. మంచిర్యాల ఆర్డీవో ఆధ్వర్యంలో సౌకర్యాలు కల్పించామని, నిర్వాహకులు, భక్తులు అధికారులకు సహకరిస్తూ జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. జాతరలో షీ టీం గస్తీ ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. మందమర్రి తహసీల్దార్ సతీశ్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, పట్టణ ఎస్ఐ రాజశేఖర్, డీటీ రవీందర్, ఆర్ఐ రాథోడ్ గణపతి, ఆదివాసీ నాయక్‌పోడ్ సేవా సంఘం సభ్యులు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు. కాగా, ఖిల్లా ప్రాంతంలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పోలీసు సిబ్బందికి జాతర బందోబస్తుపై అవగాహన కల్పించారు. జాతరకు పోలీస్ శాఖ తరపున బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, బెల్లంపల్లి సీఐ అష్టలుద్దీన్, తాండూర్ సీఐ కుమారస్వామి, రామకృష్ణాపూర్ ఎస్ఐ జీ రాజశేఖర్, సబ్ డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

నమస్తే తెలంగాణ CLASSIFIED

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

బెల్లంపల్లి: 91827 77671, 91827 77677

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు, కార్మికులు

మందమర్రి, ఫిబ్రవరి 14 : ఎన్నికల సమయంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఐఎఫ్‌టీయూ బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షుడు ఎండీ జాఫర్ ఆరోపించారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మందమర్రి ఏరియాలోని సింగరేణి గ్రీన్ పార్క్‌లో సంబంధిత వాల్ పోస్టర్లను కాంట్రాక్ట్ కార్మికులతో కలసి విడుదల చేశారు. ఎన్నికల సమయంలో లేనిపోని మాటలు చెప్పి, కాంట్రాక్టు కార్మిక కుటుంబాల ఓట్లను దండుకున్నారని, అనంతరం హామీలను మరిచి అధికారాన్ని కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. పండుగ సెలవులు, సిక్ లీవ్‌లు, ఉద్యోగ భద్రత, నివాస తదితర సదుపాయాలు కల్పిస్తామని హామీలిచ్చిన నాయకులు, అధికారం చేపట్టి 14 నెలలు గడచినా నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు, కార్మికులు రాజేశం, రాజేశ్వరి, రుక్మిణి, భారతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు నిత్యం పుస్తక పఠనం చేయాలి

జైపూర్, ఫిబ్రవరి 14 : విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు నిత్యం పుస్తక పఠనం చేయాలని జైపూర్ ఎంఈవో బీ శ్రీనివాస్ సూచించారు. జైపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నేషనల్ బుక్ ట్రస్ట్ సంచార పుస్తక విక్రయ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీవితంలో ఉన్నతదశకు చేరుకోవాలంటే ఆసక్తికరమైన రంగాన్ని ఎంచుకొని నిత్యం పుస్తక పఠనం చేయాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ బుక్ ట్రస్ట్ ద్వారా వివిధ భాషల్లో వెలువడుతున్న పిల్లల సాహిత్యాన్ని అందమైన ముద్రణతో అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం అమరేందర్, ఉపాధ్యాయులు మహేందర్‌రెడ్డి, తిరుపతి, సత్యనారాయణ, రవీందర్, బుక్ ట్రస్ట్ ఇన్‌చార్జి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలపై అవగాహన

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 14 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు నిషేధిత గంజాయి, డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, సైబర్ నేరాలపై శుక్రవారం మంచిర్యాల పట్టణ ఎస్ఐ కిరణ్‌కుమార్ అవగాహన కల్పించారు. మంచిగా చదువుకొని జీవితంలో ప్రయోజకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

వేమనపల్లి, ఫిబ్రవరి 14 : పదోతరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికావద్దని స్థానిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి రాజేశ్ సూచించారు. శుక్రవారం వేమనపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎలా ఉండాలనే దానిపై అవగాహన కల్పించారు. పరీక్షలంటే భయం వద్దని, ఒత్తిడికి గురికావద్దని ప్రశాంతంగా ఉంటూ పరీక్షలు రాయాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. జాతీయ నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా అల్బెండజోల్ మాత్రలను ఎలా వాడాలో తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కులాంతర వివాహాల రక్షణ చట్టం చేయాలి

మంచిర్యాల (ఏసీసీ), ఫిబ్రవరి 14 : కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణకు రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) మంచిర్యాల జిల్లా కార్యదర్శి డూర్కే మోహన్ డిమాండ్ చేశారు. కులాంతర వివాహం చేసుకున్న జంటలతో పట్టణంలోని చార్వాక ట్రస్ట్ హాలులో శుక్రవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వారిని శాలువాలతో సన్మానించారు. ఇటీవల రాజస్థాన్ అసెంబ్లీ ప్రత్యేక రక్షణ చట్టం కోసం తీర్మానం చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్ర